ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
సోమవారం 15 ఏప్రిల్ 2024



రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి ఆదివారం కలెక్టరేట్‌లో జరిగింది. అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్ డీకే బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి షాహీద్‌బాబు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖాధికారి కామరాజు, ఏవో దుర్గాకిషోర్ తదితరులు పాల్గొన్నారు.
- మచిలీపట్నం టౌన్

నివాళి



అర్ధరాత్రి అక్రమంగా..

'ఇసుక అక్రమ రవాణాతో నాకు గానీ, మా పార్టీ నాయకులకు గానీ ఎలాంటి సంబంధం లేదు. అక్రమ ఇసుక, బుసకకు మేమంతా ఎంతో దూరం. టీడీపీ నాయకులే ఇసుక దొంగలు..' రెండు రోజుల కిందట గరికపర్రులో జరిగిన వైసీపీ ముఖ్య కార్యకర్తలు, బూత్ కన్వీనర్ల సమావేశంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్న మాటలివి.

ఇది జరిగి రెండు రోజులు కూడా గడవకముందే రొయ్యూరు క్వారీలో శనివారం అర్ధరాత్రి ఇసుక తవ్వకాలు భారీగా జరిగాయి. ఎమ్మెల్యే ఇలాకాలో బయటి వ్యక్తులెవరైనా ఇంత ధైర్యంగా దొంగ ఇసుక రవాణా చేయగలరా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

రొయ్యూరు క్వారీలో యథేచ్ఛగా తవ్వకాలు

- అడ్డుకున్న టీడీపీ నాయకులు, గ్రామస్తులు
- కైలే గారూ.. దీనికేం సమాధానం చెప్తారు..?



రొయ్యూరులో ఇసుక అక్రమ రవాణా

తోట్లవల్లూరు, ఏప్రిల్ 14 : రొయ్యూరు క్వారీలో ఇసుక మాఫియా బరి తెగించింది. ఒక ఎక్స్‌కవేటర్, కొన్ని లారీలను తెచ్చి శనివారం అర్ధరాత్రి అనుమతిలేని పట్టా భూముల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేపట్టారు. విషయం తెలుసుకున్న దళిత నాయకుడు బండెల కోటేశ్వరరావు, మరో పదిమంది ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు క్వారీలోకి వచ్చి ఇసుక అక్రమ రవాణా చేయటానికి వీల్లేదని అడ్డుకున్నారు. ఆ సమయంలో వీఆర్వో సీహెచ్ శ్రీనివాసరావు, పోలీసులు క్వారీలోనే ఉన్నారు. అయితే, గ్రామస్తులు అధికంగా రావడంతో తవ్వకాలను ఆపేశారు. లారీలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్తున్నామని చెప్పి మార్గంమధ్యలో వదిలేశారు. దీనిపై బండెల కోటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి చేపట్టిన ఇసుక అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

గుట్టు బయటపడుతుందనే..

పట్టుబడిన లారీలు, ఎక్స్‌కవేటర్‌ను సీజ్‌చేసి కేసు నమోదు చేస్తే ఇసుక మాఫియా వెనుక ఎవరున్నారో బయటపడేదని టీడీపీ నాయకులు పేర్కొంటున్నారు. లారీలను దర్జాగా వదిలేయటం వెనుక అధికార పార్టీ నేతల ఒత్తిడి ఉందంటున్నారు. ఇటీవల ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ, ఈ బడా వ్యక్తుల లారీలను వదిలేయటం మాత్రం విమర్శలకు తావిస్తోంది.

లారీల్లో ఇసుక లేనందునే.. : వీఆర్వో

క్వారీలోకి ఒక ఎక్స్‌కవేటర్, మూడు లారీలు వచ్చిన విషయం వాస్తవమేనని, అయితే ఆ లారీల్లో ఇసుక లేదని, ఖాళీగా ఉండటంతో పంపించేశామని వీఆర్వో సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.

వైసీపీ ఓటమికి కలిసి పనిచేస్తాం

బూరగడ్డ వేదవ్యాస్‌తో వల్లభనేని బాలశౌరి, కొనకళ్ల, కొల్లు, చంద్రబాబు వద్దకు సమస్యను తీసుకెళ్లడంతో శాంతించిన వేదవ్యాస్

- 6లో..

తల్లిదండ్రులు మందలించారని..

పురుగు మందు తాగిన అక్కాచెల్లెలు

- చెల్లి మృతి.. అక్కకు తప్పిన ప్రాణాపాయం
- గుడివాడ రూరల్ పర్నాసలో ఘటన

గుడివాడ రూరల్, ఏప్రిల్ 14 : చదువులో వెనుకబడ్డారని తల్లిదండ్రులు మందలించడంతో అక్కాచెల్లెలు పురుగు మందు తాగగా, చెల్లి మృతిచెంది, అక్క ప్రాణాపాయం నుంచి బయటపడిన ఘటన గుడివాడ రూరల్ మండలం పర్నాస గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్నాసకు చెందిన కుక్కల బ్రహ్మం, పార్వతీలకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె నాగ లావణ్య (18) గుడివాడలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతోంది. రెండో కుమార్తె దేవి ధనలక్ష్మి ఇంటర్ రెండో సంవత్సరం చదివింది. దేవి ధనలక్ష్మి ఇంటర్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టులు మిగిలిపోయాయి. పెద్ద కుమార్తెకు కూడా ఇంజనీరింగ్‌లో కొన్ని సబ్జెక్టులు మిగలగా, కష్టపడి చదివిస్తుంటే సబ్జెక్టులు మిగలటం ఏమిటని తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపం చెందిన అక్కాచెల్లెలు శనివారం సాయంత్రం పురుగు మందు సేవించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రథమ చికిత్స అందించి శనివారం రాత్రి విజయవాడ తరలించారు. కాగా, చిన్న కుమార్తె దేవి ధనలక్ష్మి చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించింది. పెద్ద కుమార్తెకు ప్రాణాపాయం తప్పిందని రూరల్ ఎస్‌ఐ ఎస్.లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు. ధనలక్ష్మి మృతితో పర్నాస గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



వైభవంగా నవరాత్రోత్సవాలు

- ఆరో రోజు ప్రత్యేక పుష్పార్చనలు

- 6లో..

లే అవుట్‌లో లాభమెవరికి..?

పేదల ఇంటి స్థలాలన్నారు. గూడు లేనివారికి నీడనిచ్చేందుకే జగనన్న కాలనీలంటూ గొప్పలు చెప్పారు. అదిగో భూమి.. ఇదిగో పట్టాలంటూ అరచేతిలో వైకుంఠాన్ని చూపారు. ఆశపడ్డ పేదలు అవాసం ఏర్పడుతుందని సంబరపడిపోయారు. రోజులు గడిచేకొద్దీ.. సదరు స్థలాలకు పట్టాలు అందుకోవడం పక్కనపెడితే, ఆ వెనుక పేదల పేరుచెప్పి రూ.కోట్లలో దిగమింగిన వైసీపీ నాయకుల అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటపడ్డాయి. జగనన్న కాలనీల కోసం స్థలాలు కొనాలంటూ కొందరు.. మెరక చేయాలంటూ ఇంకొందరు.. అసలు రేటు కంటే అధికంగా ప్రభుత్వ ఖజానా నుంచి దోచుకున్నవారు మరికొందరు.. ఐదేళ్లు గడిచాక వెనుదిరిగి చూసుకుంటే జగనన్న కాలనీల పేరిట లాభపడి రూ.కోట్లు మూటగట్టుకుంది అధికార పార్టీ నాయకులైతే, మోసపోయి నిలువ నీడ లేకుండా నిలిచింది నిరుపేదలేనని మచిలీపట్నంలోని కరగ్రహారం, గిలకలదిండిలో ఎవరినడిగినా చెబుతారు.

కరగ్రహారం లే అవుట్‌లో పేదలకు నేటికీ అందని స్థలాలు

- 340 ఎకరాల సేకరణ.. మూడేళ్లుగా సాచివేత ధోరణి
- అదిగో ఇదిగో ఇచ్చేస్తామంటూ కాలయాపన
- భూమి కొనుగోలులో వైసీపీ నాయకుల దోపిడీ
- మెరక పేరిట దిగమింగిన రూ.కోట్లు
- ఎమ్మెల్యే పేర్ని నాని అండతో కార్పొరేటర్ల హవా
- రూ.కోట్లలో కూడగట్టుకున్న వైసీపీ నాయకులు
- నిలువ నీడలేక ఇంకా ఆశగా చూస్తున్న నిరుపేదలు



కరగ్రహారంలోని జగనన్న లే అవుట్ ప్రస్తుత పరిస్థితి (ఇన్‌సెట్‌లో) మెరక తోలి అనాథలా వదిలేసి..

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం) : మచిలీపట్నం నగర శివారున ఉన్న కరగ్రహారం పంచాయతీ సర్వే నెంబరు 14 నుంచి 159 వరకు 340 ఎకరాలను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని ప్రకటించారు. ఎకరం రూ.39 లక్షల చొప్పున ధరగా నిర్ణయించి రైతులకు నగదు చెల్లింపులు చేశారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద లే అవుట్‌గా చెబుతున్న ఇక్కడ మూడేళ్లుగా మెరక పనులు సక్రమంగా చేయలేదు. కొంతమంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకున్నా కనీస సౌకర్యాలు కల్పించలేదు. ఈ లే అవుట్ మధ్యగా రబ్బీసుతో తాత్కాలికంగా రహదారిని ఏర్పాటుచేయగా, అది ప్రస్తుతం కుంగిపోయింది. విద్యుత్, నీటి సౌకర్యం లేకపోవటంతో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు పడరాని పాట్లు పడుతున్నారు. కొంతమంది లబ్ధిదారులకు ప్లాట్లు చూపి, మరికొంతమందికి స్థలాలు ఎక్కడున్నాయో నేటి వరకూ చెప్పనేలేదు.

భూమి కొనుగోలు పేరుతో నయా మోసం

కరగ్రహారం లే అవుట్‌కు సంబంధించి భూమి కొనుగోలులో అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారు. ఇందులో 40 ఎకరాలకు పైగా.. పత్రాలు సక్రమంగా లేని భూమి ఉంది. స్థానిక వైసీపీ కార్యకర్త ఒకరు ఎమ్మెల్యే పేర్ని నాని అండతో, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని పత్రాలు సృష్టించి ఎకరాకు రూ.39 లక్షల చొప్పున సొమ్ము చేసుకున్నారు. ఈ అంశంపై సీఎంవో నుంచి ఉన్నతాధికారులు అప్పటి కలెక్టర్, ఆర్డీవోలను పిలిపించి వివరాలు సేకరించారు. అయినా ఈ 40 ఎకరాలకు నగదు చెల్లింపులు చేయటం గమనార్హం. కరగ్రహారానికి చెందిన 149వ సర్వే నెంబరులోని 50 సెంట్ల శ్మశాన భూమికి సైతం పత్రాలు సృష్టించి నగదు తీసుకోవటం గమనార్హం. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు తాము ఈ భూమికి నగదు ఇవ్వలేమని చెప్పినా అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెచ్చి మరీ డబ్బు దోచుకున్నారు. ఈ లే అవుట్‌లోని 340 ఎకరాల్లో 20 ఎకరాలు వివాదాల్లో ఉండగా, ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీ నిమిత్తం కొనుగోలు చేసినట్లుగా చూపారు. దీంతో 20 ఎకరాల యజమానులు హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు.

మెరక పేరుతో దోపిడీ

కరగ్రహారంలోని లే అవుట్ పల్లపు ప్రాంతంగా ఉండటంతో కొద్దిపాటి వర్షానికే మోకాలి లోతు నీరు నిలబడిపోతోంది. పల్లపు ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఎలా ఇస్తారని, మెరక చేయాలని గత ఏడాది ప్రతిపక్ష నాయకులు ఆందోళనలు చేశారు. దీనిని కూడా ఆసరాగా చేసుకుని సముద్రతీరం వెంబడి మేట వేసిన బుసకను రూపాయి ఖర్చు లేకుండా తవ్వి ఇళ్ల స్థలాల మెరక పనులు చేశారు. తొలుత మాజీమంత్రి అనుచరులకు ఇళ్ల స్థలాల మెరక పనులను అప్పగించారు. ఈ అంశం వివాదం కావటంతో స్థానిక ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా తూతూమంత్రంగా పనులు జరిపించి రూ.20 కోట్ల వరకు బిల్లులు చేసుకోవటం గమనార్హం. ఇళ్ల స్థలాల మెరక పేరుతో సుమారు 4,500 టిప్పర్ల బుసకను ఒక్కో టిప్పరు రూ.7,500 చొప్పున విక్రయించి సొమ్ము చేసుకున్నారు.

గిలకలదిండిలోనూ ఇదే పరిస్థితి

మచిలీపట్నం నగర పరిధిలోని గిలకలదిండిలో మత్స్యకారులు ఎక్కువగా నివసిస్తూ ఉంటారు. 900 మందికి స్థలాలు ఇస్తామని ఆశచూపి 18 ఎకరాల భూమిని కొన్నారు. రొయ్యల చెరువులుగా ఉన్న ఈ భూములను మెరక పేరుతో నాబార్డు నిధులు రూ.3 కోట్లను వెచ్చించి నామమాత్రంగా పూడ్చారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే పేర్ని నాని భరోసాతో ఇద్దరు కార్పొరేటర్లు చక్రం తిప్పారు. ఎకరం రూ.18 లక్షల చొప్పున ధరగా నిర్ణయించి ప్రభుత్వం నుంచి నగదు తీసుకున్నారు. కానీ, ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు మాత్రమే రైతులకు నగదు ఇచ్చి మిగిలిన మొత్తాన్ని తమ జేబులో వేసుకున్నారు. ఇళ్ల స్థలాల మెరక, భూమి కొనుగోలు రెండు అంశాల్లోనూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్న వైసీపీ నాయకులు ఆర్థికంగా బలపడ్డారు. కానీ, నేటి వరకూ లబ్ధిదారులకు ఎవరి ప్లాటు ఎక్కడుందో చూపనేలేదు. గిలకలదిండిలో నివాసం ఉండని 150 మంది పేర్లు రాసి స్థానిక కార్పొరేటర్ పెద్దమొత్తంలో నగదు అందుకున్నాడని స్థానికులు బహిరంగంగానే చెబుతున్నారు. గడప గడపకు కార్యక్రమంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపుతామని చెప్పినా ఆ ప్రక్రియను చేపట్టకుండానే మిన్నకుండిపోయారు.

- బందరు మండలం పోలాటితిప్పలో గుండేరు డ్రెయిన్‌కు, గ్రామానికి మధ్యలో ఉన్న డ్రెయినేజీ భూమిని ఇళ్ల స్థలాలుగా ఇస్తామని కొంతమేర మెరక చేశారు. సముద్రంలో పోటు వచ్చే సమయంలో ఇళ్ల స్థలాల్లోకి నీరు చేరుతుండటంతో గ్రామస్తులంతా ఎదురుతిరిగారు. దీంతో డ్రెయినేజీ భూమిలో ఇళ్ల స్థలాల ప్రక్రియ నిలిపివేశారు. వీరికి స్థలాలు ఇచ్చే ప్రక్రియ నేటికీ పూర్తికాలేదు.

పేదలకు ఇంటి పట్టా ఇచ్చి స్థలం చూపకుండా, మెరక పేరుతో అధికార పార్టీ నాయకులు రూ.కోట్లు కూడబెట్టుకోవటం గమనార్హం.



పదినెలల కిందట సీఎం జగన్ గుడివాడలో టిడ్కో లబ్ధిదారులకు పట్టాలు ఇస్తున్న చిత్రమిది. నెలలు గడుస్తున్నా నేటికీ ఒక్కరికి ఇల్లు చేతికొచ్చింది లేదు..



పైపై మెరుగులతో, మౌలిక సదుపాయాలు కూడా లేని టిడ్కో ఇళ్లు

దేనికి సిద్ధం?

గుడివాడకు గతంలోనే సీఎం జగన్ వరాల వర్షం

పది నెలలు అవుతున్నా ఒక్క హామీ నెరవేరని దైన్యం

నేడు గుడివాడలో సిద్ధం బహిరంగ సభ

ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారంటున్న పురవాసులు

'మేమంతా సిద్ధంగా లేం' అంటూ ఆగ్రహం

- టీడీపీ హయాంలో గుడివాడలో నిర్మించిన టిడ్కో ఇళ్లు..? 'సిద్ధం' కాలేదు..
- సీఎం జగన్ ఆర్భాటంగా ప్రకటించిన దళితుల శ్మశానవాటిక..? 'సిద్ధం' కాలేదు..
- మచిలీపట్నం-ముదినేపల్లి రహదారి అనుసంధాన ప్రక్రియ..? 'సిద్ధం' కాలేదు..
- గుడివాడ, నందివాడ మండలాల్లోని తాగునీటి రిజర్వాయర్..? 'సిద్ధం' కాలేదు..
- జలజీవన్ మిషన్‌లో గుడివాడకు తాగునీరు..? 'సిద్ధం' కాలేదు..
- గుడివాడలో అంతర్గత రహదారుల నిర్మాణం..? 'సిద్ధం' కాలేదు..

సరిగ్గా పది నెలల కిందట టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవానికి గుడివాడ విచ్చేసిన సీఎం జగన్ వేదికపై ఆర్భాటపు ప్రసంగాలు చేస్తూ.. వరాల జల్లు కురిపించారు. రూ.కోట్లు కుమ్మరిస్తామని ఘంటాపథంగా ప్రకటించారు. నెలలు గడుస్తున్నా ఒక్కటంటే ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదు. ఇన్నాళ్లకు 'మేమంతా సిద్ధం' అంటూ సోమవారం మళ్లీ గుడివాడ గడప తొక్కుతున్న సీఎంకు 'మేమంతా ఎందుకు సిద్ధం కావాలి..' అంటూ పురవాసులు ప్రశ్నిస్తున్నారు.

గుడివాడ : 2023, జూన్ 16వ తేదీన టిడ్కో గృహ సముదాయాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి జగన్ గుడివాడ విచ్చేసి బహిరంగ సభలో నియోజకవర్గానికి వరాలజల్లు కురిపించారు. పురపాలక పరిధిలో దళితుల శ్మశానవాటికకు రూ.5 కోట్లు, టిడ్కో మాస్టర్ ప్లాన్ రోడ్డు మచిలీపట్నం-ముదినేపల్లి రహదారి అనుసంధానం కోసం రూ.17 కోట్లు, గుడివాడ, నందివాడ మండలాల్లోని తాగునీటి రిజర్వాయర్ నిర్మాణం భూసేకరణ కోసం రూ.45 కోట్లు, టిడ్కో ఇళ్ల వద్ద, జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం రూ.9.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జల్‌జీవన్ మిషన్ కింద తాగునీటి పనుల నిమిత్తం గుడివాడకు రూ.160 కోట్ల పనులు, గుడివాడ పురపాలక సంఘంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి రూ.26 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు.

దళిత శ్మశానంపై దోబూచులాట

స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని అడిగారంటూ దళితుల శ్మశాన వాటిక స్థల సేకరణకు నిధులు మంజూరు చేస్తున్నానని సీఎం హామీలు గుప్పించారు. కేవలం నెల వ్యవధిలో స్థలాన్ని సేకరించి అప్పగిస్తానన్నారు. ఈ మాటలకు పొంగిపోయిన స్థానిక వైసీపీ నాయకులు.. జగన్ దళితుల పాలిట దేవుడని, సమస్యలు తీర్చే గొప్ప నాయకుడంటూ ఆయన చిత్రపటాలకు పాలభిషేకాలు చేశారు. కానీ, నేటికీ ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. కనీసం భూసేకరణ దశ కూడా దాటలేదు.

టిడ్కో.. మాట మార్చుకో..

2018, మే 7వ తేదీన ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా జగన్ గుడివాడ బహిరంగ సభలో టిడ్కో ఇళ్లను ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కారు. లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చి, వారితో బ్యాంకు రుణాలు తీసుకుని, రాష్ట్ర ఖజానాకు జమ చేసుకున్నారు. మౌలిక వసతులు కల్పించి ఇళ్లు ఇస్తామని జగన్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఇక స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని అయితే ఒక అడుగు ముందుకేసి అన్ని సౌకర్యాలను కల్పిస్తామని, లబ్ధిదారులు కట్టుబట్టలతో వస్తే చాలని, ఫర్నీచర్ సహా ఇళ్లను సిద్ధం చేసి ఇస్తామని హామీలు గుప్పించారు. కానీ, నేటికీ లబ్ధిదారులకు ఇళ్లు అందలేదు.

అంతర్గత రహదారులేవీ..?

టిడ్కో మాస్టర్ ప్లాన్ రోడ్డు మచిలీపట్నం-ముదినేపల్లి రహదారి అనుసంధానం కోసం రూ.17 కోట్లు, టిడ్కో గృహాల వద్ద, జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం రూ.9.50 కోట్లతో అభివృద్ధి చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. జెట్ స్పీడ్‌తో పనులను చేపట్టనున్నామని పేర్కొన్నారు. కానీ, ఎక్కడా పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. ఈ ప్రతిపాదన

- మిగతా 6లో



టీడీపీలో చేరిన వారితో గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

వరుసపెట్టి వలసలు

గన్నవరంలో దాదాపు వైసీపీ ఖాళీ

- యార్లగడ్డవైపు చూస్తున్న కీలక నేతలు
- ఒకేరోజు 800 మంది చేరిక
- గుడివాడ, బెజవాడలోనూ ఇదే పరిస్థితి

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల్లో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సాధారణంగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గెలిచే పార్టీలోకి చేరడం ప్రతిసారీ జరిగేదే. ఈసారి ఈ వలసలు సునామీని తలపిస్తున్నాయి. జగ్గయ్యపేట మొదలుకుని అవనిగడ్డ నియోజకవర్గం వరకు ఎటుచూసినా వైసీపీ నుంచి టీడీపీలో చేరికలే.

గన్నవరంలో వైసీపీ ఖాళీ

గన్నవరం నియోజకవర్గంలో వైసీపీ దాదాపు ఖాళీ అయింది. ఇక్కడి నుంచి టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు బరిలో ఉన్నారు.

- మిగతా 6లో



ఉయ్యూరు మండలం చినఓగిరాలలో ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో మూడువారాలకుపైగా నిలిపి ఉంచిన సంధ్య ఆక్వా కంపెనీకి చెందిన కంటైనర్లు

రియల్ వెంచర్‌లో కంటైనర్లు

- మూడు వారాలకుపైగా నిలిపి ఉన్న వైనం
- అవి విశాఖలో మత్తు పదార్థాలతో పట్టుబడిన కంపెనీకి చెందినవని అనుమానం

ఉయ్యూరు, ఏప్రిల్ 14 : ఉయ్యూరు మండలం చినఓగిరాలలో ఓరియల్ ఎస్టేట్ వెంచర్‌లో సంధ్యా ఆక్వా కంపెనీకి చెందిన కంటైనర్లు రోజుల తరబడి కదల్చకుండా నిలిపి ఉంచడంపై పలు సందేహాలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత నెలలో విశాఖ ఓడరేవులో సంధ్యా ఆక్వాకు చెందిన కంటైనర్‌లో విదేశాల నుంచి డ్రగ్స్ పట్టుబడిన కేసు సంచలనం సృష్టించడం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో అదే కంపెనీకి చెందిన 20కిపైగా కంటైనర్లు మూడు వారాలకుపైగా ప్రఫుల్లా రియల్ ఎస్టేట్ వెంచర్‌లో నిలిపి ఉంచడం పట్ల గ్రామస్తుల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆక్వా కంపెనీకి కనుమూరు సమీపాన కర్మాగారం వద్ద పెద్ద పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ దానిని వదిలేసి చిన ఓగిరాల వెంచర్‌లో ఓమూల ఎవరికీ కన్పించకుండా దాచిపెట్టడం, వాటి వద్ద కాపలాగా ఓ వ్యక్తిని ఉంచడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై రియల్ ఎస్టేట్ వెంచర్ యజమానిని వివరణ కోరగా తనకేమీ తెలియదని, తనను అడగకుండా కంటైనర్లు నిలిపి ఉంచారని తెలిపారు. కంటైనర్లు తీసుకువెళ్లాలని కాపలా ఉన్న వ్యక్తిని ఆదేశించినట్టు వివరించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

జగ్గయ్యపేట రూరల్, ఏప్రిల్ 14 : మండలంలోని అన్నవరం గ్రామంలో వివాహిత అనుమానాస్ప మృతి స్థానికంగా సంచలనం కలిగించింది. మండలంలోని అన్నరానికి చెందిన రుంజా దశరద జగదీశ్వరి మూడో కుమార్తె రమాదేవి (29)కీ, అదే గ్రామానికి చెందిన రాంబాబుతో పదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. రాంబాబు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. మూడేళ్లుగా భార్యభర్తల మధ్య విబేధాలు రావటంతో గ్రామంలోనే విడివిడిగా ఉంటున్నారు. రెడ్డినాయక్ తండాకు వెళ్లే రహదారి పక్కన గుట్టల్లో రమాదేవి ఆదివారం అనుమానాస్పదంగా మృతి చెంది ఉండటాన్ని గమనించిన స్థానికులు ఆమె బంధువులకు సమాచారం అందించారు. ఆమె మృతి చెందిందని ధ్రువీకరించుకుని పోలీసులకు సమాచారం అందించారు. సీఐ జానకిరామ్, ఇన్‌చార్జ్ ఎస్ఐ పద్మారావు సిబ్బందితో వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదుతో క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లను పిలిపించారు. పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఆమె భర్తే ఆమెను హత్య చేశాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మృతురాలి భర్త, బంధువులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



ఘటనా స్థలంలో మృతదేహం, (ఇన్‌సెట్లో) రమాదేవి (ఫైల్)

వైసీపీ ఓటమి ఖాయం : కేశినేని చిన్ని

- టీడీపీలోకి 500 మంది చేరిక

విద్యాధరపురం, ఏప్రిల్ 14 : జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసీపీ ఓటమి ఖాయమని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినే ని శివనాథ్ (చిన్ని) జోస్యం చెప్పారు. గొట్టుముక్కలకు చెందిన 500 మంది నాయకులు కార్యకర్తలు వైసీపీని వీడి ఆదివారం విజయవాడ గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నందిగామలో మొండితోక బ్రదర్స్ అరాచకాలకు ప్రజలు విసిగెత్తిపోయారని, అందుకే మార్పు కోరుకుంటున్నారని చిన్ని పేర్కొన్నారు. గొట్టిముక్కల నుంచి 90 మంది వైసీసీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో బుజ్జి, వెంకటేశ్వరరావు, తాటికూరి రాఘవరావు, తాటికూరి అమ్మారావు, బండ్లమూడి చేదరరావు, బండ్ల రాంబాబు, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టెం శ్రీనివాసరావు ఉన్నారు.



శివనాథ్ (చిన్ని) సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు

వైసీపీ ఓటమికి కలిసి పనిచేస్తాం

- బూరగడ్డ వేదవ్యాస్‌తో వల్లభనేని బాలశౌరి, కొనకళ్ల, కొల్లు,
- చంద్రబాబు వద్దకు సమస్యను తీసుకెళ్లడంతో శాంతించిన వేదవ్యాస్

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 14 : అవినీతి అక్రమాలతో ఐదేళ్లుగా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలను వేధిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు అందరం కలిసి పనిచేద్దామని కూటమి నుంచి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ ఇంటి వద్ద వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ, కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర.. వేదవ్యాస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు. పెడన టికెట్ ఆశించిన ఆయనకు టికెట్ దక్కకపోవడంతో అనారోగ్యానికి గురయ్యారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో వేదవ్యాస్‌ను ఆదివారం చంద్రబాబు వద్దకు బాలశౌరి తీసుకెళ్లారు. సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం బాలశౌరి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల అనంతరం వేదవ్యాస్‌కు సముచిత స్థానం కల్పించేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. పెడన, మచిలీపట్నంలలో వేదవ్యాస్ ఎన్నో సేవలందించారన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉంటున్న వేదవ్యాస్ రానున్న ఎన్నికల్లో కలిసి పనిచేసేందుకు హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో జనసేన మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రామకృష్ణ, జనసేన నాయకులు మాదివాడ రాము, టీడీపీ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, గోపు సత్యనారాయణ, మోటమర్రి బాబా ప్రసాద్, ఎండీ ఇలియాస్ బాషా, పిప్పళ్ల కాంతారావు , తలారి సోమశేఖర్ పాల్గొన్నారు.

● 17న ప్రజాగళంను విజయవంతం చేయండి

ఈ నెల 17 వతేదీన పెడన, మచిలీపట్నంలలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటిస్తారని ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బాలశౌరి కోరారు. ఆదివారం మచిలీపట్నం బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, న్యాయవాది సోడిశెట్టి బాలాజీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో బాలశౌరికి బిజెపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.



వేదవ్యాస్‌తో కలిసి ఐక్యతాభివాదం చేస్తున్న వల్లభనేని బాలశౌరి, కొనకళ్ల నారాయణరావు, కాగిత కృష్ణ ప్రసాద్, కొల్లు రవీంద్ర

● జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

కంకిపాడు : కంకిపాడులో ఏర్పాటు చేసిన నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం పెనమలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్, జనసేన పార్టీ పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్తతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనేసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, తాడిగడప మున్సిపాలిటి అధ్యక్షుడు తాతపూడి గణేష్ పాల్గొన్నాడు.

బీసీల సంక్షేమం కూటమితోనే

- మైలవరం జయహో బీసీ సభలో కొల్లు

మైలవరం, ఏప్రిల్ 14 : బీసీలకు నిజమైన స్వాతంత్ర్యం ఇచ్చింది స్వర్గీయ ఎన్టీఆర్ అని, నాటికీ, నేటికీ బీసీల బాగోగులు చూసేది టీడీపీనే అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఉత్తుత్తి రిజర్వేషన్లు పెట్టి బీసీలను మభ్య పెట్టడమే కాక ప్రభుత్వ అవినీతిని అసమర్థను ప్రశ్నించే టీడీపీ బీసీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి బీసీ నేతలను జైల్లో పెట్టించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. మైలవరంలో ఆదివారం నిర్వహించిన జయహో బీసీ సభ జనసంద్రంగా మారింది. వేలాదిగా ప్రజలకు తరలివచ్చారు. రవీంద్ర మాట్లాడుతూ అచ్చెన్నాయుడితో పాటు తనపై జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. అధికారంలోకి రాగానే దుర్మార్గుడిపై పోరాటం చేస్తామని బీసీలు ఏ ఒక్కరూ దుర్మార్గుడికి ఓటు వేయవద్దన్నారు. బీసీ డిక్లరేషన్‌తో బీసీలకు మరింత సంక్షేమం ఉంటుందన్నారు. వైసీపీలో బీసీలకు గౌరవం లేకనే పార్థసారధి లాంటి వ్యక్తులు టీడీపీలోకి వచ్చారన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంకుగా చూసే పార్టీ వైసీపీ అని ఆరోపించారు. జగన్‌ను ఎన్నికల్లో తరమి కొట్టాలని ఎంపీ అభ్యర్థి చిన్నిని, ఎమ్మెల్యే అభ్యర్థిని వసంతను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ పార్టీ అధ్యక్షుడు నెట్టం రఘురాం మాట్లాడుతూ రాక్షస పాలనను బటన్‌తో పీక నొక్కి తరమికొట్టాలన్నారు. ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ బీసీ సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. మైలవరం కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈనెల 22న తాను నామినేషన్ వేయనున్నానని, ప్రతి ఒక్కరూ నామినేషన్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నేతలను గజమాలతో సత్కరిస్తున్న బీసీ నాయకులు



బీసీ సదస్సుకు హాజరైన జనం

కోడి కత్తి లాంటిదే గులకరాయి దాడి

- కొల్లు రవీంద్ర ధ్వజం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 14 : సీఎం జగన్‌రెడ్డిపై గులకరాయి దాడి.. కోడి కత్తి లాంటి ఒక రాజకీయ డ్రామాలాగా ఉందని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆదివారం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోడిశెట్టి బాలాజీ కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడారు. సీఎం పర్యటన జరుగుతూంటే విద్యుత్ సరఫరాకు అటంకం కలగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. చీకట్లో సీఎం రోడ్ షోకు ఎలా అనుమతిచ్చారన్నారు. అంత భద్రతా వలయాన్ని దాటి రాయి ఎలా వచ్చిందన్నారు. ముఖ్యమంత్రికే సెక్యూరిటీ ఇవ్వలేని పోలీసు శాఖ ప్రతిపక్షాలకు ఈ ఎన్నికలు సజావుగా జరగడానికి ఏ విధమైన సెక్యూరిటీ ఇవ్వగలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గోపు సత్యనారాయణ, మోటమర్రి బాబా ప్రసాద్, ఎండీ ఇలియాస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై రాళ్ల దాడి పబ్లిసిటీ స్టంట్

- నెట్టెం రఘురాం ధ్వజం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 14 : సీఎం జగన్‌రెడ్డి సిద్ధం సభలకు ప్రజల స్పందన కరువైన నేపథ్యంలో రాళ్ల దాడి జరగటం అనేక అనుమానాలకు తెర లేపుతోందని మాజీ మంత్రి, విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన నివాసంలో విలే కర్లతో మాట్లాడారు. సీఎం కనీస భద్రత ఇవ్వలేని స్థితిలో డీజీపీ, ఇంటెలి జెన్స్ అధికారులు ఉండటం సిగ్గుచేటని, సీఎం సభకు కనీసం కరెంటు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందా అని ప్రశ్నించారు. గత ఎన్నికలకు ముందు కోడి కత్తి దాడి, అనంతరం సీఎం బాబాయి వివేకాపై గొడ్డలి వేటు, తాజాగా గుణదలలో రాళ్ల దాడులు చూస్తుంటే ఎన్నికల సమయంలోనే సీఎంపై దాడులు జరగటం రాష్ట్రంలో వివేకవంతులైన ప్రజలు అందరినీ ఆలోచింపజేస్తోందని అన్నారు. సీఎం, ప్రతిపక్ష నేతలకు కనీసం భద్రత కల్పించలేని డీజీపీ, ఇంటిలిజెన్స్ అధికారులు రాజీనామా చేయాలని, తమ పాలనా వైఫల్యానికి సిగ్గుపడాలని అధికార పార్టీ నేతలకు సూచించారు.

జగన్ డ్రామాలను ప్రజలు నమ్మరు

- బొండా ఉమా

పాయకాపురం, ఏప్రిల్ 14 : ప్రతి ఎన్నికలకూ ముందు ఓట్ల కోసం ప్రజల్లో సానుభూతి పొందేందుకు జగన్ ఏదో ఒక విషయాన్ని తెరపైకి తెస్తున్నారని, కాలం చెల్లిన డ్రామాలను ప్రజలు నమ్మరని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవ చేశారు. మొగల్రాజపురంలోని ఆయన నివాసంలో ఆదివారం విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన చేస్తే దాడి జరగడం విచిత్రంగా ఉందన్నారు. ఇది ముమ్మాటికి పోలీసు, భద్రతా వైఫల్యమే అని విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటిస్తుంటే ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనిపై రాష్ట్ర డీజీపీ, ఇంటిలిజెన్స్ ముఖ్య అధికారులు బాధ్యత వహించాలన్నారు.

కన్నులపండువగా ఉరుసు ఉత్సవం

కంచికచర్ల, ఏప్రిల్ 14 : హిందూ - ముస్లింల ఐకమత్యానికి, మత సామరస్యానికి చిహ్నంగా నిలిచిన హజరత్ అబూబకర్ ఉరఫ్ బడేమియా స్వామి (తుర్లపాడు) ఉరుసు (ఉత్సవం) ఆదివారం కన్నులపండవగా ప్రారంభమైంది. రాజకీయాలకు అతీతంగా ముస్లిం కుటుంబాలు దర్గాకు తరలివెళ్లటంతో ఒకవైపు కంచికచర్ల మండలం పెండ్యాలలో, మరోవైపు చందర్లపాడు మండలం తుర్లపాడులో సందడి వాతావరణం నెలకొంది. వ్యవసాయ పనులు ముగిసిన తర్వాత మామిడి కాయల సీజన్ ప్రారంభంలో పెండ్యాల ముస్లింలు రెండు రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా అందరూ బడేమియా స్వామి ఉరుసును ఘనంగా జరుపుకొంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పెండ్యాల ముస్లింలు శనివారం సాయంత్రానికే స్వగ్రామం చేరుకున్నారు. ఆదివారం ఉదయం పిల్లలు, వృద్ధులను తీసుకుని అందరూ దర్గాకు బయలుదేరారు. కొంత మంది సంప్రదాయం ప్రకారం ఎడ్ల బండ్లపై మునేటి మీదుగా చందర్లపాడు మండలం తుర్లపాడు చేరుకోగా, ఇంకొంత మంది కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా తుర్లపాడు తరలివెళ్లారు. నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య పెండ్యాల వాసులకు ప్రత్యేకంగా ఉరుసు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పలువురు దాతలు మజ్జిగ, తాగునీరు అందించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దర్గా వద్ద ఖాళీ భూముల్లో పట్టాలతో ప్రత్యేకంగా డేరాలు ఏర్పాటు చేసుకున్నారు. గోధమ పిండి, పంచదార, నెయ్యితో మిఠాయి, బిర్యానీ, పలావు తయారుచేసి, బడేమియా దర్గాలో నమాజు, ప్రత్యేకంగా పూజలు చేశారు. రాత్రి అక్కడే జాగారం చేసి తెల్లారి ఉదయం ఎడ్ల బండ్లు తోలుకొచ్చిన హిందువులతో కలిసి భోజనాలు చేసి పెండ్యాల తిరిగి వస్తారు. దీంతో రెండు రోజుల ఉత్సవం ముగుస్తుంది. అయితే వందల సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ఉరుసు, కుల, మత, ధనిక, పేద అనే తేడా లేకుండా అందరూ సమానమేనన్న గొప్ప భావన ప్రతి ఒక్కరిలో కలుగుతోంది.



తుర్లపాడు దర్గా వద్ద డేరాలతో విడిది



ముస్లింలతో కోలాహలంగా మునేటి తీరం

తిరుపతమ్మ సేవలో
దేవదాయశాఖ ఆర్‌జేసీ

పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 14 : దేవదాయశాఖ రాజమండ్రి ప్రాంతీయ సంయుక్త కమిషనర్, కాకినాడ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు ఆదివారం తిరుపతమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ రాజగోపురం వద్ద విజయరాజును ఆలయ అధికారులు, వేదపండితులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ు ఈఈ వైకుంఠరావు, ఏఈవో తిరుమలేశ్వరరావు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు. ఆదివారం అమ్మవారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

జగన్‌వి దుష్టరాజకీయాలు : సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 14 : నిన్న కోడి కత్తి, నేడు గులక రాయి నాటకాలతో జగన్ దుష్ట రాజకీయాలు చేస్తున్నాడని కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య విమర్శించారు. తన నివాసంలో ఆదివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం తదితర అంశాలపై చర్చ జరిపారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, గత ఎన్నికల్లో జగన్ కోడికత్తి డ్రామాతో ప్రజలను మభ్య పెట్టారన్నారు. అదే తరహాలో తనపై తానే రాయితో దాడి చేయిం చుకొని సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నా డని విమర్శించారు.

ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ

నందిగామ, ఏప్రిల్ 14 : ఎన్నికల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అంకిత భావంతో ఉండాలని నందిగామ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రవీంద్రరావు కోరారు. నందిగామ ఎన్నికల సిబ్బందికి ఆదివారం కేవీఆర్ కళాశాలలో శిక్షణ నిర్వహించారు. ఈవీఎంలలో చిన్నచిన్న సమస్యలు తలెత్తినప్పుడు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

ట్రాక్టర్ దగ్ధం

జగ్గయ్యపేట రూరల్, ఏప్రిల్ 14 : రామచంద్రుని పేటలో ట్రాక్టర్ ఇంజన్ స్టార్ట్ చేస్తుండగా నిప్పురవ్వలు పడి ఒక్కసారిగా మంటలు అంటుకుని ట్రాక్టర్ దగ్ధమైన ఘటన ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన చుక్కా రోజా ఇటీవలరూ. 3.50 లక్షలతో ట్రాక్టర్ కొనుగోలు చేశారు. వ్యవసాయ పొలంలో మొక్కజొన్న వొలిచి పొట్టును తరలించే క్రమంలో ట్రాక్టర్ స్టార్ట్ చేసి వదిలేశారు. ఈ క్రమంలో నిప్పురవ్వలు వలిచిన పొత్తుపై పడి మంటలు వ్యాపించి ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయింది.



వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

వైభవంగా నవరాత్రోత్సవాలు

- దుర్గమ్మ ఆలయంలో ఆరోరోజు ప్రత్యేక పుష్పార్చనలు

వన్‌టౌన్, ఏప్రిల్ 14 : దుర్గమ్మ ఆలయంలో చైత్రమాస వసంత నవరాత్రోత్సవాల్లో ప్రత్యేక పుష్పార్చనలు కొనసాగుతున్నాయి. ఆరోరోజు ఆదివారం అమ్మవారికి కాగడా మల్లెలు, జాజులు, మరువంతో అర్చించారు. భక్తులు కరుణించు మాయమ్మ కనకదుర్గ అంటూ దుర్గమ్మను స్తుతించారు. పుష్పార్చన, అమ్మవారి మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు పొంగళ్లు సమర్పించారు. ఆదివారం, చైత్రమాస వసంత నవరాత్రోత్సవాల కారణంగా ఎండను, ఉక్కపోతను సైతం లెక్కచేయకుండా మహిళలు, వృద్ధులు, పిల్లలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మరువం, జాజులు, కాగడా మల్లెలతో జరిగిన అర్చనలో ఈవో కేఎస్ రామారావు దంపతులు పాల్గొని అమ్మవారిని అర్చించారు.

● సూర్యోపాసన సేవ

దేవస్థానంలో ప్రతి ఆదివారం లోకకళ్యాణార్థం సూర్యోపాసన సేవ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భక్తులు పలువురు పాల్గొని తమ ఆయురారోగ్యాలను పరిరక్షించాలని కోరుతూ సూర్యనారాయణస్వామిని కొలిచారు. అర్చకులు యథావిధిగా సూర్యోపాసన సేవ, అరుణ పారాయణ తదితరాలను నిర్వహించారు. పలువురు భక్తులు చండీ హోమం, ఖడ్గమాలార్చన, లక్షకుంమార్చన, శ్రీచక్రనవావరణార్చన తదితర ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు.

● సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

దుర్గగుడిలో షష్టి తిథి సందర్భంగా మాసవారి ఆర్జిత సేవ కింద వల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్ల లీలా కల్యాణోత్సవాన్ని మహామండపం ఏడో అంతస్తులో నిర్వహించారు. కల్యాణోత్సవ క్రతువును శాస్త్రోహితంగా నిర్వహించారు. దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈవో రామారావుతో పాటు దేవదాయ కమిషనర్ సత్యనారాయణ భక్తులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

● అన్నవితరణకు విరాళం

దుర్గగుడిలో ప్రతిరోజూ నిర్వహించే అన్నవితరణ కార్యక్రమానికి విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన దంగేటి రవిశంకర్, యమున దంపతులు ఆదివారం ఆలయానికి విచ్చేసి రూ.1,01,116లు విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ అధికారులకు అందజేశారు.

● ధర్మపదం

వసంత నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయంలోని ధర్మపదం వేదికపై ఆదివారం నందికొట్కూరుకు చెందిన డి.సాయిలిక్షిత ఆధ్వర్యంలో నృత్యప్రదర్శన నిర్వహించారు. కళాకారుల ప్రదర్శన అహూతులను ఆకట్టుకుంది.



ధర్మపదం వేదికపై కళాకారుల నృత్యప్రదర్శన

వరుసపెట్టి వలసలు

(5వ పేజీ తరువాయి)

ఆయనకు ప్రత్యర్థిగా వంశీ వైసీపీ తరఫున పోటీ చేస్తున్నారు. వెంకట్రావుకు బలమైన క్యాడర్ ఉంది. ఎప్పుడైతే వెంకట్రావు వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకున్నారో ఆరోజే అధికశాతం వైసీపీ క్యాడర్ టీడీపీలో చేరింది. అయితే మొదటి నుంచి టీడీపీలో ఉండి, పార్టీ కోసం పనిచేస్తున్న వారిని దృష్టిలో పెట్టుకుని వెంకట్రావు తన వెంట వచ్చే వైసీపీ శ్రేణుల విషయంలో ఆచీతూచి అడుగులు వేస్తూ వచ్చారు. ఇప్పుడు గేట్లు ఎత్తేయడంతో ఒక్కసారిగా వలసల వరద మొదలైంది. శనివారం ఒక్కరోజే సుమారు 800 మంది ఎస్సీ, బీసీ, మైనారిటీ సోదరులు వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకొన్నారు. నియోజకవర్గంలో 50 గ్రామాల నుంచి వైసీపీ శ్రేణులు, నాయకులు ఇప్పటికే టీడీపీలో చేరారు. మిగిలిన 30 గ్రామాల నుంచి కూడా త్వరలో చేరికలు ఉంటాయని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలోనూ వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. విజయవాడ తూర్పులో కీలకమైన నాయకులుగా ఉన్న బొప్పన భవకుమార్, యలమంచిలి రవి వంటి నాయకులను పార్టీ వైపు ఆకర్షింప చేయడంలో విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని విజయవంతమయ్యారు.

టీడీపీలోకి చెన్నుపాటి

విజయవాడ నగరానికి చెందిన వంగవీటి రంగా బావమరిది, ప్రముఖ నాయకుడు చెన్నుపాటి శ్రీనివాస్ ఆదివారం టీడీపీ కండువా కప్పుకొన్నారు. కేశినేని చిన్ని ఆధ్వర్యంలో చెన్నుపాటి శ్రీనివాస్‌తో పాటు పెనమలూరు నియోజకవర్గానికి చెందిన మంచినేని పరమేశ్ కూడా టీడీపీలో చేరారు. చెన్నుపాటి శ్రీనివాస్ ప్రభావం నగరంలోని మూడు నియోజకవర్గాలపై ఉంటుంది. రాధారంగా మిత్రమండలిని తెరవెనుక ఉండి నడపడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తారు.కాపు సామాజికవర్గానికి చెందిన వారిని సమన్వయం చేయడంతోపాటు మిగిలిన సామాజికవర్గాలతోనూ శ్రీనివాస్‌కు మంచి పరిచయాలు ఉన్నాయి. దీంతో ఈయన్ను పార్టీలోకి తెచ్చేందుకు కేశినేని చిన్ని చేసిన ప్రయత్నం ఫలించింది.

దేనికి సిద్ధం?

(5వ పేజీ తరువాయి)

కూడా కాగితాలకే పరిమితమైంది. కనీసం టెండర్లు కూడా పిలవలేదు. ఇక సీఎం ప్రత్యేక నిధులు రూ.26.45 కోట్లతో గుడివాడ పురపాలక సంఘంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి జగన్ సభాముఖంగా శంకుస్థాపన చేశారు. కొడాలి నాని అండ్ కో మాత్రం ఎన్నికల కోడ్ రాకకు వారం ముందు రహదారుల నిర్మాణానికి హడావిడిగా మళ్లీ శంకుస్థాపన చేసింది. పనులు ప్రారంభించకుండానే బిల్లులు చేసుకున్నారని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

తాగునీటి రిజర్వాయర్‌కు దారేదీ..?

గుడివాడ, నందివాడ మండలాల్లోని తాగునీటి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ కోసం రూ.45 కోట్లు మంజూరు చేస్తున్నట్లు జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. కానీ, ఎక్కడా భూసేకరణ దశ దాటలేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. పరిశీలన పేరుతో అధికారులు, ఎమ్మెల్యే కొడాలి నాని హడావిడి చేశారు. ఒక దశలో లింగవరం శివారు మెరకగూడెంలో రిజర్వాయర్ ఏర్పాటుకు భూములను గుర్తించారు. నాని తన అనుచరులతో రైతులను భయపెట్టి వారి వద్ద నుంచి సుమారు 48 ఎకరాలు తక్కువ మొత్తానికి కొన్నారు. తన అనుచరుల చేతికి భూములు వచ్చే వరకు అధికారులపై ఒత్తిడి తెచ్చి భూసేకరణ ప్రక్రియ ప్రారంభించకుండా నిలుపుదల చేశారు. చివరికి దిక్కుమొక్కులేని విధంగా విడిచిపెట్టారు. నందివాడ మండలం జొన్నపాడు శివారులో చేపట్టిన రిజర్వాయర్ భూసేకరణ దశ దాటలేదు. ఇక్కడ నిధులు సిద్ధంగా ఉన్నా భూములు కోల్పోతున్న రైతులు అడిగిన మొత్తాన్ని ఇవ్వడానికి అనుమతులు ఆలస్యం కావడంతో ఈ ప్రాజెక్టు కూడా అటకెక్కింది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258



నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.04

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం



క్షీరబంధు చెక్కు అందజేస్తున్న నాని

గన్నవరం, ఏప్రిల్ 14 : కృష్ణామిల్క్ యూనియన్‌లో పాలుపోసే ప్రతి రైతుకు వయసుతో సంబంధం లేకుండా క్షీరబంధు పథకం వర్తిస్తుందని ఆ యూనియన్ డైరెక్టర్ పాలడుగు నాని అన్నారు. స్థానిక పాల కేంద్రంలో పాలు పోసే వీరంకి శ్రీనివాసరావు మృతి చెందగా ఆ కుటుంబానికి క్షీరబంధు పథకం ద్వారా రూ.50 వేల చెక్కును ఆదివారం అందజేశారు. పాలకేంద్రం డైరెక్టర్లు కర్రేటి గంగరాజు, మట్టా శంకర్, ఢిల్లీ సీతారామయ్య, కాసరనేని శ్రీనివాసరావు, మేకా రఘు, సూపర్‌వైజర్ యాసిన్, వేతన కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహోన్నతుడు అంబేడ్కర్

కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, బోడె ప్రసాద్



కానూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాలశౌరి, బోడె ప్రసాద్



నిడమానూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

పెనమలూరు, ఏప్రిల్ 14 : బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నతుడు అంబేడ్కర్ అని టీడీపీ కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కానూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. పలు భాషల్లో ఆయన అత్యంత ప్రావీణ్యుడని కొనియాడారు. కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, శొంఠి శివరాంప్రసాద్, దోనేపూడి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి



చినఓగిరాలలో..

ఉయ్యూరు : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం వాడవాడలా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆర్డీవో డి రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వరరావు అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్‌నగర్, ప్రధాన సెంటర్‌లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. చినఓగిరాలలో ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ సాయి, సీపీఎం నాయకుడు మిక్కిలినేని అంబేడ్కర్ యూత్, స్థానికులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కడవకొల్లు, కాటూరు, ముదునూరు, కలువపాముల, ఆకునూరు, సాయిపురం తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలి



గన్నవరంలో..

గన్నవరం : భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలో అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన అవుటపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి యార్లగడ్డ వెంకట్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గన్నవరంలో టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లా డేవిడ్‌రాజు, సరిహద్దు సుధాకర్‌రావు, పరిమి అజయ్‌కుమార్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమా పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవిఆర్ కిషోర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. గన్నవరంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, న్యాయవాదులు విమల్‌కుమార్, నల్లమోతు రమేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలే టీడీపీ లక్ష్యం



బాపులపాడు అంబేడ్కర్‌నగర్‌లో..

హనుమాన్‌జంక్షన్ : అంబేడ్కర్ ఆశయాలే టీడీపీ లక్ష్యమని పలువురు నాయకులు అన్నారు. బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుక ఆదివారం బాపులపాడు అంబేడ్కర్‌నగర్‌లో టీడీపీ నేత దయాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు చింతల వెంకటశివఅప్పారావు, దన్నే దుర్గారావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు వేగిరెడ్డి పాపారావు, దయాల రాజీవ్‌కాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, కొల్లి బుజ్జి, తాడిశెట్టి శ్రీనివాసరావు, కడవకొల్లు నాగరాజు, గుమ్మడి శేషగిరిరావు, లంకశివ, ముత్యాల సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే లక్ష్యంగా..



వీరవల్లిలో..

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : సమసమాజ స్థాపనే లక్ష్యంగా కృషి చేసిన మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అని టీడీపీ నాయకులు లంక సురేంద్ర మోహన బెనర్జీ, ఆళ్ల గోపాలకృష్ణ వేర్వేరు కార్యక్రమాల్లో కొనియాడారు. వీరవల్లి, బండారుగూడెం, రంగన్నగూడెం, పెరికీడు, కానుమోలు, ఆరుగొలను, కొత్తపల్లి, మల్లవల్లి, బండారుగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వీరవల్లి ఆర్‌పీహెచ్ కాలనీలో యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సర్పంచ్ పిల్లా అనిత, రామారావు, బొడ్డు స్వర్ణలత, తదితరులు ఆవిష్కరించారు.

తేలప్రోలు, పెదఅవుటపల్లిలో..



తేలప్రోలులో..

ఉంగుటూరు : మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో సూపరింటెండెంట్ ఎన్. బసవయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిచారు. తేలప్రోలు, పెదఅవుటపల్లి గ్రామాల్లో టీడీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తేలప్రోలు జోసఫ్‌నగర్‌లో గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు వెంకటరెడ్డి, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించగా, పెదఅవుటపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మున్నా రామకృష్ణ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి, ఆళ్ల హనోక్, గాదిరెడ్డి మోహన్‌రెడ్డి, రాజబోయిన శివాజీ, గులిపల్లి సందీప్, గుడ్డేటి శ్యాం, నల్లూరి సుధాకర్, నిమ్మకూరి మహేష్, దుడ్ల కుమార్, చౌటపల్లి ప్రవీణ్, యలమర్తి అనిల్, లంకా సత్తిరాజు, ఆరుమళ్ల సోమిరెడ్డి, కొండేటి కొండలరావు, వెంకటేశ్వరరావు, చట్టుమాల నవీన్, రెబ్బా మరియకుమార్, దొప్పల సురేష్ గొట్టుముక్కల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ గొప్ప నేత..



నున్నలో..

విజయవాడ రూరల్ : దేశం గర్వించదగ్గ గొప్ప నేత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద వేణు అన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్నలో అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్లిమంత కోటేశ్వరరావు, పొరిటిగడ్డ దేవదాసు, ప్రత్తిపాటి సుందరయ్య పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం..

గుణదల : అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని గన్నవరం కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా నిడమానూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కానూరు యుగంధర్, బండి వెంకట్రావు, మాదాల నానిబాబు, మారంపూడి సాంబయ్య, పైడిముక్కల దావీదు, పైడిముక్కల కిరణ్, నరేష్, నల్లమూతి వందనం, గోగులమూడి రాము, బాపట్ల కిరణ్ కుమార్, అంకం సాయి, వాసు, దుర్గారావు పాల్గొన్నారు.

సైకో పాలనతో టీడీపీకి ప్రజాదరణ



టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులతో బోడె హేమ, నాయకులు

పెనమలూరు, ఏప్రిల్ 14 : సైకో పాలనతో విసుగు చెందిన వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరడానికి మొగ్గు చూపుతున్నారని బోడె హేమ అన్నారు. యనమలకుదురులో ఆదివారం జరిగిన పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా బోడె ప్రసాద్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వెలగపూడి బాబూరావు, నారాయణ, సాంబయ్య, నాగేశ్వరరావు, బాజీ, సుభాని, భూలక్ష్మి, నాగరాజు, గోపి, గాంధారి, ఏడుకొండలు, బుజ్జి, కుమారి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీకి 10 టన్నుల కూరగాయల వితరణ



కూరగాయల లారీకి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

కంకిపాడు, ఏప్రిల్ 14 : టీటీడీ నిత్యాన్నదాన పథకానికి 10 టన్నుల కూరగాయలను ఈడుపుగల్లుకు చెందిన లక్ష్మీఎన్‌క్లేవ్ కాలనీ నుంచి ఆదివారం పంపించారు. గోవిందస్వామి భక్తసమాజం సింగపూర్ ప్రతినిధి సంధ్య ఈ కూరగాయలను వితరణ చేశారు. ఆదివారం కూరగాయలలోడు లారీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రహాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అత్తులూరి వెంకటేశ్వరరావు, రత్న దంపతులు లారీకి జెండా ఊపి తిరుమలకు పంపించారు. ఇప్పటికి వరకు గోవింద భక్తసమాజం ఆధ్వర్యంలో 170 లారీల కూరగాయలు పంపించినట్టు ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత్ర వైద్యులు రామశేషయ్య, యలమంచిలి ఈశ్వరరావు, బొబ్బా మల్లికార్జునరావు, గోవింద స్వామి భక్తసమాజం సభ్యులు పాల్గొన్నారు.

17న నవమి కల్యాణోత్సవం

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 14 : స్థానిక అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 17న కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు ముందుగా ఆలయంలో గోత్ర నామాలతో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రేపు గన్నవరంలో రజకుల ఆత్మీయ సమావేశం

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 14 : గన్నవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ నెల 16న రజక వృత్తిదారుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రజక సాధికారిక విభాగం నియోజకవర్గం కన్వీనర్ చాగంటిపాటి వెంకటకృష్ణ తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో బాపులపాడు మండలంలోని రజక సంఘం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. యార్లగడ్డ నాయకత్వంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు దయాల రాజేశ్వరరావు, చీమలదండు రామకృష్ణ, చిక్కవరపు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బరితెగించిన వైసీపీ

ఎన్నికలకోడ్ ఉల్లంఘించి ప్రధాన సెంటర్‌లో ధర్నా

ఉయ్యూరు, ఏప్రిల్ 14 : ఉయ్యూరులో వైసీపీ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాలతో ఆదివారం ధర్నా చేశారు. విజయవాడలో శనివారం రాత్రి జగన్మోహన్ రెడ్డిపై రాయి దాడికి నిరసనగా పార్టీ నాయకులు జెండాలు పట్టుకుని ధర్నా చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 144వ సెక్షన్ అమలులో ఉన్నప్పటికి ధిక్కరించి నిరసన తెలుపుతూ ధర్నా చేయడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకుల ధర్నాను నిలువరించాల్సిన పోలీసులు వారికే కొమ్ముకాస్తున్న తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల నిబంధనలను బేఖాతరు చేస్తున్నారు.



ఉయ్యూరు సెంటర్‌లో ధర్నా చేస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొనకళ్ల బుల్లయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న కొనకళ్ల బుల్లయ్య

విజయవాడ రూరల్, ఏప్రిల్ 14 : రాష్ట్రంలో బీసీల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొనకళ్ల బుల్లయ్య అన్నారు. విజయవాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం పాతపాడులో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. తమ అధినేత నారా చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే బీసీల అభ్యున్నతికి అన్ని విధాలుగా కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండు సుబ్రహ్మణ్యంరాజు, గొడ్డళ్ల చిన్న రామారావు తదితరులు పాల్గొన్నారు.

డిక్లరేషన్‌తో బీసీల స్థితిగతుల్లో మార్పు

పెనమలూరు : టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లోని అంశాలు రాష్ట్ర బీసీల స్థితిగతులను మార్చి వారిని అభివృద్ధి పథంలో తీసుకెళతాయని బీసీ నేతలు శొంఠి శివరాంప్రసాద్, సంగెపు రంగారావు అన్నారు. ఆదివారం యనమలకుదురులో అనంతనేని ఆజాద్ ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బీసీలకు 50ఏళ్లకే పింఛన్ విధానం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. 2019 నుంచి రాష్ట్రంలో మూడు వందల మందికిపైగా బీసీలు ప్రాణాలు పోగొట్టుకున్నారని, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి బీసీలను తాకాలంటేనే భయపడే విధంగా చట్టాన్ని అమలు చేస్తామనడం అద్భుతమన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును, బోడె ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

సంక్షేమ పథకాలు రద్దు దుర్మార్గం

కంకిపాడు, ఏప్రిల్ 14 : ఎస్సీలకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి రద్దు చేయడం దుర్మార్గమని పెనమలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగ జయప్రకాష్ ఆధ్వర్యంలో కంకిపాడు ఎస్సీ కాలనీకి చెందిన 70 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బోడె ప్రసాద్, జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త ముప్పా రాజా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎంపీ బాలశౌరి మాట్లాడు తూ, అధికార పార్టీకి చెందిన నాయకులు దళితులపై దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, సుదిమళ్ల రవీంద్ర, వెంకటరమణ, వణుకూరు విక్రం, చలవాది రాజ, పులి శ్రీనివాసరావు, బొప్పూడి శివరామకృష్ణ పాల్గొన్నారు.



వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బోడె ప్రసాద్, వల్లభనేని బాలశౌరి, ముప్పా రాజా

నూతన కార్యవర్గం ఏకగ్రీవం

గన్నవరం, ఏప్రిల్ 14 : మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో వీసీఎస్ అండ్ టీపీ సింగ్‌నగర్ డివిజన్ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు జాకీరా సుల్తానా అధ్యక్షతన ఆదివారం జరిగింది. దీనిలో గత కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గం ఏకాగ్రీవంగా ఎన్నికైంది. సింగ్‌నగర్ డివిజన్ నూతన అధ్యక్షులుగా గుండె స్లీవ, కార్యదర్శి అవుతు మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి పళ్లెం జయప్రకాష్, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. గవర్నింగ్ బాడీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు, షేక్ ఇమాం తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఆక్రమణపై ఆందోళన



నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

పొద్దుటూరు (కంకిపాడు), ఏప్రిల్ 14 : ప్రొద్దుటూరు ఎస్సీ శ్మశాన వాటిక ఆక్రమణపై గ్రామ టీడీపీ నాయకుడు పావనమూర్తితో పాటు ఎస్సీ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల శ్మశాన వాటిక సమీపంలోని పొలాన్ని యజమాని విజయవాడకు చెందిన వారికి విక్రయించగా వారు సరిహద్దు రాళ్లను తొలగించారని, పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు బొడ్డు చింతయ్య, వై. మోషె, ప్రకాష్, ఈడే రామకృష్ణ, బొడ్డు భగత్ సింగ్, పంతగాని సుబ్బారావు, చొప్పవరపు బాలబ్రహ్మం, సాతులూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	248
చికెన్ స్కిన్‌లెస్	258

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.04

రేపటి నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం

కోడూరు, ఏప్రిల్ 14 : మత్స్య సంపద పునరుత్పత్తి దశ నేపథ్యంలో చేపల వేటకు కేంద్ర ప్రభుత్వం రెండు నెలలు విరామం ప్రకటించిందని పాలకాయితిప్ప మెరైన్ సీఐ టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. పాలకాయితిప్ప గ్రామంలో మత్స్యకారులకు ఆదివారం చేపల వేట నిషేధంపై అవగాహన కల్పించారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట చేయరాదన్నారు. మత్స్యకారులు సముద్రంలో మెకనైజ్డ్ బోట్లతో చేపల వేటకు వెళ్లరాదని వివరించారు. ఉత్తర్వులు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై ఉజ్వల్ కుమార్, రైటర్ రెహమాన్ జానీ, స్టేషన్ సిబ్బంది, పాలకాయితిప్ప గ్రామస్థులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కొనకళ్ల నారాయణ, పక్కన బుద్ధప్రసాద్

కూటమి అభ్యర్థుల విజయానికి కలిసి పనిచేయాలి

అవనిగడ్డ, చల్లపల్లి టీడీపీ కార్యాలయాల ప్రారంభోత్సవంలో కొనకళ్ల పిలుపు

అవనిగడ్డ : కూటమి అభ్యర్థుల విజయం కోసం కార్యకర్తలంతా కలసికట్టుగా పని చేయాలని బందరు మాజీ ఎంపీ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయాన్ని కొనకళ్ల నారాయణరావు, జనసేన పార్టీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను ప్రారంభిస్తున్నామని, కార్యకర్తలంతా సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతం కోసం, కూటమి విజయం కోసం కృషి చేయాలని తెలిపారు. మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థి బాలశౌరిలకు మద్దతుగా నిలవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, టీడీపీ నేతలు తలశిల స్వర్ణలత, మండవ బాలవర్థిరావు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, పైడిపాముల కృష్ణకుమారి, విశ్వనాథుని మురళీ, బచ్చు రఘునాథ్, కోట సాయి, షేక్ బాబావలి, మొగల్ మురాద్ బేగ్, తూమాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** రామానగరం, పాగోలు గ్రామాల్లో ఏర్పాటుచేసిన టీడీపీ కార్యాలయాలను జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. నియోజకవర్గ జనసేన అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ రామానగరంలో జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మండలి వెంకట్రామ్, బాలకోటేశ్వరరావు, చ మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, గొరిపర్తి సుబ్బారావు, మేకా వెంకటేశ్వరరావు, విజయ రాధిక, కృష్ణకుమారి, మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ, యార్లగడ్డ లంకబాబు, బోలెం నాగమణి, సజ్జా చలపతిరావు, చంద్ర వెంకటేశ్వరరావు, వేమూరి రమేష్, పరిశె మౌళి, గుత్తికొండ కోటేశ్వరరావు, మల్లంపల్లి శివరామకృష్ణ, అడుసుమిల్లి నాగమధు, మేకా పెద్దబ్బాయ్, మోర్ల శివ, జనసేన నేతలు ఉస్మాన్ షరీఫ్, బొందలపాటి వీరబాబు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతా : విక్కుర్తి



అవనిగడ్డ, ఏప్రిల్ 14 : ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లో కొనసాగుతానని ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం అవనిగడ్డలో భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత కొత్తపేట లోని గ్రామదేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది అనుచరులతో అవనిగడ్డ ఎనిమిదో వార్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద, సీతాయిలంకలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అవనిగడ్డలో శ్రీనివాస్ ఇంటి వద్ద దాదాపు మూడు వేల మంది కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజల అభ్యున్నతి కోసం, దివి అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, వారం, పది రోజుల్లో తన రాజకీయ పయనం ఎటువైపు అన్నది అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. నియోజకవర్గ ముఖ్య నేతలు తెలుగుదేశం పార్టీలో చేరాలని, మరి కొందరు ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని ఒత్తిడి తీసుకురాగా, సమిష్టిగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. జనసేన పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలని ఆలోచించానని, కొన్ని సమీకరణల వల్ల తనకు సీటు రాలేదని, అయినా వేలాది మంది అభిమానులు తనకు మద్దతుగా నిలిచారన్నారు., అది తన నైతిక విజయంగా భావిస్తున్నానన్నార. టీడీపీ, జనసేన, వైసీపీ నేతలు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.



50వ డివిజన్‌లో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర



ప్రియనాథుడుకు పార్టీ కండువా కప్పుతున్న వెనిగండ్ల

అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతాం

• బందరు, గుడివాడ టీడీపీ అభ్యర్థులు రవీంద్ర, వెనిగండ్ల

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 14 : మచిలీపట్నాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం రాత్రి 50వ డివిజన్‌లో జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ పర్యటించారు. రవీంద్ర మాట్లాడుతూ, మచిలీపట్నం నియోజకవర్గాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతానన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకు వస్తామన్నారు. టీడీపీ నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, ఇలియాస్ పాషా, పడమట నాగరాజు, గోవిందు, గనిపిశెట్టి గోపాల్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, కిలాని అచ్చయ్యనాయుడు, పిన్నింటి అయ్యప్ప, పాలపర్తి పద్మజ, వసంతకుమారి, జనసేన నాయకులు గడ్డం రాజు, బండి విజయ్, రామినాయుడు పాల్గొన్నారు.



కౌతవరంలో వెనిగండ్ల ప్రచారం

గుడ్లవల్లేరు : నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో అగ్రగామిగా నిలుపుతానని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. కౌతవరం పంచాయతీ బలరామపురం, పద్మాలపాలెంలలో రాము బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. తొలుత కొండాలమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. రామాలయంలో పూజలు నిర్వహించి ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, వి.బి.కె.బి సుబ్బారావు, తూము చలమయ్య, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, వల్లభనేని వెంకటరావు, ఎ.రామ్మోహనరావు, గరికపాటి రాంబాబు, తూము పద్మజ, ఈడే కృష్ణ, వడ్లమూడి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

గుడివాడ : గుడివాడ 28వ వార్డుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు లంకపల్లి ప్రియనాథుడు మరికొన్ని కుటుంబాలు ఆదివారం వెనిగండ్ల రాము సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీకండువాను కప్పి రాము ఆహ్వానించారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, దింట్యాల రాంబాబు, యలవర్తి శ్రీనివాసరావు, లింగం ప్రసాద్, డేవిడ్, కొడాలి రాజా, రెడ్డి అప్పారావు, గూడపాటి రాజేష్, అమరాపు తిరుపతి, నవీన్, ప్రవీణ్, తలశెట్టి వేణు, మండాది శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో మహిళాభివృద్ధి : విశ్రమ

పమిడిముక్కల : టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని టీడీపీ అభ్యర్థి వర్ల కుమార్‌రాజా సతీమణి విశ్రమ అన్నారు. కుమార్ రాజా, బాలశౌరి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం పమిడిముక్కలలో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. గ్రామ సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ ఇమడాబత్తిన వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శశికళ, పార్టీ నాయకులు షైనేని ఇందిర, దివ్య తదితరు లు పాల్గొన్నారు.

కూటమి విజయమే లక్ష్యం : కొల్లూరి

అవనిగడ్డ : సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి విజయమే లక్ష్యంగా మాదిగలంతా కృషి చేస్తారని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు కొల్లూరి బసవ మాదిగ అన్నారు. అవనిగడ్డలో బుద్ధప్రసాద్‌ను ఎమ్మార్పీఎస్ నేతలు, మహాజన సోషలిస్టు పార్టీ నేతలు కలిసి మద్దతు తెలిపారు. ఎన్‌డీఏ కూటమికి ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మద్దతు తెలిపిన నేపథ్యంలో కూటమి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ సువర్ణరాజు, నియోజకవర్గ అధ్యక్షులు కొడాలి ఏలియా మాదిగ, కొక్కిలిగడ్డ నవీన్, కైతేపల్లి రాజేష్, శీలం శర్మ మాదిగ, జయప్రకాష్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘటన నాయకుల ప్రచారం



మచిలీపట్నం టౌన్ : రానున్న ఎన్నికల్లో జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఆనందసూర్య పిలుపునిచ్చారు. శిడింబి అగ్రహారంలో ఆదివారం ఆనందసూర్య, వేమూరి రామకృష్ణారావు, గూడూరు వెంకట హనుమంతరావు, వారణాసి దుర్గాశారధి, ఏ.ఆర్.కె. మూర్తి, పి.వి. ఫణికుమార్, సోమయాజుల రఘుశర్మ, కాశీనాధుని సుధాకర్, మంచుగంటి ధనలక్ష్మి తదితరులు పర్యటించారు. పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని నిర్మించేందుకు ఎమ్మెల్యే పేర్ని నాని అడ్డుపడ్డారన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

• జయంతి సందర్భంగా వివిధ సంఘాల నేతల ఉద్ఘాటన

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 14 : అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద, బడుగు వర్గాల అభివృద్ధికి పాటుపడదామని మచిలీపట్నం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి, ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. జయంతి సందర్భంగా లక్ష్మీటాకీసు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఉమ్మడి అభ్యర్థులు కొల్లు రవీంద్ర, కాగిత కృష్ణప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, టీడీపీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ల బుల్లయ్య, ఎస్సీ నాయకులు చిన్నం సురేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలశౌరి మాట్లాడుతూ, అంబేడ్కర్ భవనాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేశామని, అయితే ఎమ్మెల్యే పేర్ని నాని అడ్డుపడ్డారన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే అంబేడ్కర్ భవనాన్ని పునరుద్ధరిస్తామన్నారు. గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, లంకే శేషగిరి, గోపు సత్యనారాయణ, బత్తిన దాసు, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, కాసాని భాగ్యారావు, షేక్ జలీల్, వంపుగడల చౌదరి, గల్లా తిమోతి, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, వేము కోటేశ్వరరావు పాల్గొన్నారు. అంబేడ్కర్‌కు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బూరగడ్డ అశోక్‌కుమార్, కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ మతీన్ తదితరులు నివాళులర్పించారు. **పెడన :** తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పెడన నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ గూడూరు, ఆకుమర్రు, మల్లవోలు, పోలవరం, ఐదుగుళ్ళపల్లి, రామన్నపేట, రాయవరం గ్రామాలలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పెడన రూరల్ :** శేరీవర్తర్లపల్లిలో పెడన నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేవేంద్ర, దేవరపల్లి, మడక, బల్లిపర్రు, ఉరివి తదితరగ్రామాలలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. **గుడివాడ :** అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఆదిమాంధ్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము నివాళ్ళులర్పించారు. జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షులు పొంగులేటి జయరాజు తదితరులు పాల్గొన్నారు. నాగవరప్పాడులోని అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా జై భీమ్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. **నందివాడ :** నందివాడ, తుమ్మలపల్లి, కుదరవల్లి, ఇలపర్రు, పెదలింగాల, వెన్ననపూడి, పోలుకొండ, తమిరిశ, అనమనపూడి గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పాలాభిషేకాలు చేశారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. నందివాడ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై చంటిబాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **తోట్లవల్లూరు :** అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. తోట్లవల్లూరులో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ పెనుముత్స రాధిక తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. **పామర్రు :** అం బేడ్కర్ విగ్రహానికి ఎంపీ అభ్యర్థి బాలశౌరి, ఎమ్మెల్యే అభ్యర్థులు కుమార్‌రాజా, కైలే అనిల్‌కుమార్, డి.వై.దాస్ నివాళులర్పించారు. తాడిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల:** ఘంటసాల మండలంలోని పలు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. పాపవినాశనం, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి, జీలగలగండి గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పలువురు నాయకులు నివాళులర్పించారు. మండలి వెంకట్రామ్, కోన రాజశేఖర్, సిద్ధినేని కుమార్ రాజా, అంకం మారుతిరావు, సర్పంచ్ కుంపటి అనిత, టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్ర బోస్, తాడికొండ వెంకటేశ్వరరావు, కుంపటి చిట్టిబాబు, ఆవుల ధర్మ వెంకట నరసయ్య, కుంపటి సుబ్బారావు, పైడిపాముల నెహ్రూ, మన్నెం విక్రమరావు, దిరిశం వెంకట్రావు, ఆరుంబాక రవి, సోలే శ్రీను, కొమ్ము సుందరరావు తదితరులు పాల్గొన్నారు. చిలకలపూడి దళితవాడలో సర్పంచ్ కొణతం విజయలక్ష్మి, ఘంటసాలపాలెంలో సర్పంచ్ దోనె రజని నివాళులర్పించారు. దోనె వెంకటేశ్వరరావు, గొరుముచ్చు వెంకటేశ్వరరావు, గొర్రుముచ్చు శ్రీనివాసరావు పాల్గొన్నారు. దిరిశంవాని దళితవాడలో అంబేడ్కర్ చిత్రపటానికి దళిత సంఘం నేతలు నివాళులర్పించారు. **అవనిగడ్డ రూరల్ :** మాలమహానాడు కార్యాలయంలో అంబేడ్కర్‌కు అధ్యక్షుడు దోవా గోవర్ధన్ నివాళుర్పించారు. మోదుమూడిలో బీజేపీ నేతలు నగరాయులు, చంద్రశేఖర్, భూపతి సుబ్రహ్మణ్యం, తుంగల గిరి తదితరులు పాల్గొన్నారు .బదలాయి చెరువులో పుట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. **నాగాయలంక :** పెదపాలెం, గణపేశ్వరం, బరంకుల, మర్రిపాలెం, నంగేగడ్డ, చోడవరం, నాగాయలంక గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు మంచాల తిరుపతి వరప్రసాద్, తానంకి పోతురాజు, గుంటూరు సురేష్, లకనం నాగాంజనేయులు, దాసరి శేఖర్, దాసరి జీవరత్నం, నాగిడి తాతారావు, దున్న రాజేష్ నివాళులర్పించారు. **కూచిపూడి :** అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, పామర్రు టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి వర్ల కుమార్ రాజాలు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొవ్వ కోర్టు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో న్యాయవాదులు కొల్లూరి రామాంజనేయులు, కూరేటి వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. **మోపిదేవి :** అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ రావి దుర్గావాణి, మండల టీడీపీ అధ్యక్షుడు నడకుదుటి జనార్దనరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి జనార్ధనరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెదప్రోలు చైతన్య నగర్, ప్రశాంతి నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహాలకు మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **కోడూరు :** నాయుడుపేటలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు బండే శ్రీనివాసరావు, పూతబోయిన శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరిరావు, పిల్లి మల్లిఖార్జునరావు, గోగినేని సోమశేఖరరావు, కొండవీటి రామకృష్ణ, బడే విఠల్ రావు, మద్దూరి కాంతారావు, కూరాకుల ప్రసాద్, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఉల్లిపాలెం గ్రామంలో మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, పెద్ది భాస్కరరావు, బడే గాంధీ, బడే వీరబాబు, కాగిత రామారావు, పరిశె నాగమల్లేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శిరీష డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **అవనిగడ్డ :** అవనిగడ్డ బార్ అసోసియేషన్‌లో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. న్యాయవాది కర్రా సుధాకర్ బహూకరించగా, జూనియర్ న్యాయమూర్తి లంకే గోపీనాథ్ ఆవిష్కరించారు. అందె శివరామకృష్ణ, కొండవీటి ఈశ్వరరావు, కోలా సుబ్బారావు, పులిగడ్డ నాగేంద్రుడు, పరుచూరి రాఘవేంద్రరావు, బడే వెంకట శేషగిరిరావు, ఇమ్మిడిశెట్టి సుబ్బారావు, బాసు నాంచారయ్య నాయుడు, లక్ష్మీనారాయణ, నరహరిశెట్టి ఈశ్వరరావు, చిట్టిప్రోలు ప్రసాద్, యార్లగడ్డ ప్రసాద్, చెన్ను నాగమల్లేశ్వరరావు, తిమ్మన సుబ్బారావు, దామెర్ల నాగరాజు, రేపల్లె జ్యోతిబసు, తుంగల శ్రీను, తోట వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్, రాయపూడి వేణుగోపాలరావు, మాచవరపు ఆదినారాయణ, కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, గుడివాక శేషుబాబు కర్రా సుధాకర్, మేడికొండ విజయ్, కంచర్ల ఆనంద్, లింగం బాబురావు, గుంటూరు వినయ్ తదితరులు నివాళులర్పించారు. **బంటుమిల్లి :** అంబేడ్కర్ 133వ జయంతిని వివిధ సంఘాలు నిర్వహించారు. సర్పంచ్ సుజ్ఞానం కృష్ణవేణి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూనపరెడ్డి వీరబాబు, యిల్లూరి లీలాకృష్ణ, పిన్నెంటి రత్తయ్య, అంగర రంగనాధ్, బొర్రా కాశీ, పాలడుగు వెంకటేశ్వరరావు, పులగం నాగమల్లేశ్వరరావు, కరుణజ్యోతి, జరీనా, రత్నం, బాబ్జీ, బండారు నాగచంద్ర, భూపతి రమేష్, సన్నాల రఘు, తదితరులు పాల్గొన్నారు.





జయంతి సందర్భంగా అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బాలశౌరి, రవీంద్ర, కాగిత, వెనిగండ్ల రాము

మన కోసం మనం ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్ట్‌కు విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడుదాసరి రామ్మోహనరావు లక్ష రూపాయల విరాళం అందజేశారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. రామ్మోహనరావు సతీమణి దాసరి స్వర్ణలత మూడో వర్ధంతి సందర్భంగా విరాళాన్ని ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ పద్మావతి, సభ్యులు నల్లూరి రామారావులకు అందజేశారు. గతంలో అనేక పర్యాయాలు ఆయన ఇచ్చిన విరాళాలతో కలిపి మొత్తం రూ.19 లక్షలు ట్రస్ట్‌కు వితరణ చేశారు. స్వచ్ఛ కార్యకర్తల తరపున డాక్టర్ డీఆర్కే. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

బంటుమిల్లి : ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని బంటుమిల్లి అగ్నిమాపకశాఖ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రమాదాలు జరిగిన వెంటనే 101కి సమాచారం ఇవ్వాలని సూచించారు. **కూచిపూడి :** అగ్నిమాపక వారోత్సవాలను మొవ్వ అగ్నిమాపక కేంద్రంలో తహసీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ ఆదివారం ప్రారంభించారు. అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తహసీల్దార్ పరిశీలించారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు సంభవించినప్పుడు ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు అగ్నిమాపక శాఖాధికారులు తెలిపారు. అగ్నిమాపక అధికారి జి.వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **అవనిగడ్డ :** అగ్నిమాపక వారోత్సవాలను జయప్రదం చేయాలని అవనిగడ్డ అగ్నిమాపక శాఖాధికారి ప్రసాద్ కోరారు. అవనిగడ్డలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.